## కథ

# భరణం

''నెలా పదిహేను రోజులు దాటిపోయింది ఎవ్వెక్కడ భోజనం చెయ్యటం మొదలెట్టి, భోజనం ంద వెయ్యి రూపాయలు ఇస్తానన్నావు. ప్రతి నెలా ఇచ్చే రెండు వేలూ ఇవ్వలేదు. నువ్వే ఇస్తావేమోనని చూస్తే మాట్లాడవు. నేనెలా సంసారం ఈడవాలి?'' అడిగింది తల్లి రుక్మిణమ్మ రాజారావును.

'ఇదుగో ఈ రెండు వేలు జమ కట్టుకో. వెయ్యి తరువాత స్తాను. కొడుక్కు భోజనం పెట్టి డబ్బడిగే తల్లిని నిన్నే చూశాను'' అన్నాడు రాజారావు తల్లికి డబ్బు ఇస్తూ.

''తండ్రి పోయాక కుటుంబ బాధ్యత నెత్తినేసుకొని పెద్దకొడుకును నిన్నే చూస్తున్నాను. నేను మాత్రం ఎక్కడ నుండి తెచ్చిపెట్టేది. ఆ వెయ్యి కూడా ఇవ్వు. ఎప్పుడో ఇస్తానంటే కుదరదు.''

''నా దగ్గర అంతే వుంది. అది భరణం అని చెప్పి మూడు వేలు ఇచ్చింది. అందులో వెయ్యి ముసలిముండ ట్టేసింది. అదేమిటే అంటే లాయరు ఫీజు చ్చుకోవా అంది.''

''ముసలి ముండెవరు?''

''బామ్మ''

''పెళ్ళాని తెచ్చుకోటానికి అవిడ రాయబారం తీసుకెళ్ళావా?''

''మరేం చెయ్యను. బామ్మ చేసి ంత మాత్రం నువ్వు చెయ్యలేపోయావు!''

''ఆవిడ నోటికి భయపడి నీ పెళ్ళాం నీకు మూడు వేల భరణం కింద ఇచ్చిందా?''

''అవును. దానికి పొగరు. సగం జీతం కూడా ఇవ్వలేదు.''

''సిగ్గులేదురా మొహానికి! పెళ్ళాం భరణంతో బతుకుతావా?'' అని ఈసడించుకుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది రుక్మిణమ్మ.

'ఈసడించుకున్నా ఫర్లేదు, డబ్బడగకుండా వుంటే అదే పదివేలు' అనే తత్వం రాజారావుది.

రాజారావు తల్లి నుండి విడిపోయి, భార్య రేఖతో వేరే ఫ్లాటులో వుండేవాడు. తన జీతంలో సగం ప్రావిడెంటు ఫండు ందా, మిగతా సగం ఫ్లాటు కి నుకు కట్టేవాడు. రేఖ జీతంతోనే ఇల్లు గడిచేది. అతను అనుమానం మనిషి. ఆమెకు స్వాతంత్ర్యం లేకుండా చేశాడు. చివరకు ఆమె విసిగిపోయి భర్తనొదిలేసి పుట్టింటికి వెళ్ళిపోయింది. అలా ఆమె ద్వారా రాబడి ఆగిపోవటంతో తనెలా బతకాలా అన్న సమస్య ఎదురైంది అతనికి. భార్య పుట్టింటికి వెళ్ళిపోవటంతో, తల్లి ఇంట్లో భోజనం చెయ్యసాగాడు అతను. అందుకు ఆమె అతను ప్రతి నెలా ఇచ్చే రెండు వేలుకాక, అదనంగా వెయ్యి రూపాయలు ఇవ్వమంది. భార్య భరణం అని చెప్పి ఇచ్చిన రెండు వేలు తల్లికిచ్చాడు. కానీ మరో వెయ్యి కూడా ఇమ్మన్నది ఆమె. ఈ నెల కాకపోయినా వచ్చే నెలయినా భోజనం కింద వెయ్యి జమకట్టకపోతే తల్లి ఊరుకోదని రాజారావుకు తెల్సు. రేఖ ప్రతి నెలా మూడు వేలు భరణం ఇచ్చినా అది తల్లికివ్వాల్సి వుంటుంది. ఇంక తనకు పైఖర్చుకు డబ్బుండదు. ఏం చెయ్యాలో తోచలేదు రాజారావుకు.

రేఖ ఇంటికి వస్తే తన సమస్యలు తీరిపోతాయి. తను మొగుడన్న లక్ష్యమే లేదు ఆమెకి. బరితెగించిన ఆడది కనుకే న్ను వదిలేసి లేచిపోయింది. ఇంక దానికి అడ్డా ఆపా? స్కూటరులో పెట్రోలు పోయించుకోవటానికి కూడా డబ్బు లేదు. ఫోను బిల్లు కట్టాలి, కరెంటు బిల్లు కట్టాలి. చేతి పైసాలేదు. అప్పుడు మిత్రుడు కళ్యాణ్ గుర్తుకువచ్చాడు రాజారావుకు. అతను ళ్ళయినా బాచిలర్ జీవితమే గడుపుతున్నాడు. అతన్ని అప్పు అడుగుదామనుకున్నాడు రాజారావు.

రాత్రి తల్లి ఇంట్లో భోజనం చేసి తన ఫ్లాటుకు చేరాక కళ్యాణ్‌కు ఫోను చేశాడు రాజారావు.

''హల్లో నేనేరా, రాజారావును.''

''నీ బండబడ, బతికే వున్నావా? నేనే నీకు ఫోను చేద్దామనుకుంటున్నా. ఖాళీగా వున్నావా? ఓ అరగంటలో బయలుదేరి మీ ఇంటికి వస్తున్నాను. రాత్రికి అక్కడే పడుకుంటాను'' అన్నాడు కళ్యాణ్ మహదానందంగా.

''సరే, తగలడు'' అన్నాడు రాజారావు, 'వాడు వచ్చినప్పుడు డబ్బడుగుదాం' అనుకుంటూ.

''ఏం పట్టుకు రమ్మంటావు?''

''నా దగ్గర డబ్బుల్లేవు''

''నీ బొంద. నీ దగ్గర ఎప్పుడు డబ్బేడ్చింది కనుక? ఓ నాలుగు నాకవుల్లు పట్టుకువస్తాను.''

''నీ ఇష్టం'' అని ఫోను పెట్టేశాడు రాజారావు.

రాజారావుకు తాగుడు అలవాటు లేదు. కానీ, మిత్రులెవరయినా బలవంతం చేస్తే కాదనడు. వాళ్ళ ఆనందం కోసం తను తాగుతాడు కనుక డబ్బు ఖర్చు కూడా వాళ్ళే పెట్టుకోవాలనే సిద్ధాంతం రాజారావుది. అది నిజమే కదా, వాళ్ళ ఆనందం కోసం తనెందుకు డబ్బు ఖర్చు చెయ్యాలి?

ఓ అరగంట తర్వాత కళ్యాణ్ సరంజామా పట్టుకువచ్చాడు. బాటిల్ ఓపెన్ చేసి సెషను షురూ చేశారు.

''మీ ఆవిడ ఎప్పుడు వస్తుందిరా?'' అడిగాడు కళ్యాణ్ మొదటి గ్లాసు గడగడా తాగేస్తూ.

''ఎప్పుడు ఛస్తుందో, వళ్ళు పొగరుది.''

''తిట్టటమెందుకురా. హాయిగా దొరికిన స్వేచ్ఛని ఎంజాయ్ చెయ్యక''

''డబ్బు కటకటగా వుంటే ఏం ఎంజాయ్ చేస్తాం? మా బామ్మని రాయబారానికి తీసుకెళ్ళి తంటాలు పడితే మూడు వేలు భరణమివ్వటానికి ఒప్పుకుంది.''

''పెళ్ళాం భరణం!'' అని కిసుక్కున నవ్వాడు కళ్యాణ్. షాంపేన్ బాటిలు ఓపెన్ చేస్తే చేతినడ్డు పెట్టినా పైకి తన్నుకొచ్చే ద్రావకంలా పొర్లి పొర్లి నవ్వాడు అతను.

''ఎందుకంత నవ్వుతావు! అది నాతో కాపురం చెయ్యటం లేదు. అందుకు కాంపన్సేషనుగా డబ్బిస్తోంది'' అన్నాడు రాజారావు.

''నీ తెలివి తేటలకు నా జోహార్లు నాయనా! పీనాసి వెధవ్వి. నీతో ఇంతకాలం కాపురం చేసినందుకే ఆవిడను మెచ్చుకోవాలి. ఓ పని చెయ్యి. ఆడవికు విడాకులిచ్చేసి, మరో పెళ్ళి చేసుకో. మళ్ళీ కట్నం గుంజవచ్చు. మరో అనుభవం కూడా లభిస్తుంది.''

''విడాకులంత తేలికా? నువ్వు ఇచ్చావా మీ ఆవిడకు విడాకులు?''

''ఆ ప్రయత్నంలోనే వున్నాను.''

''నేను మహా ఇబ్బందుల్లో పడిపోయాను. ప్రస్తుతానికి విడాకుల గురించి ఆలోచించే తీరికే లేదు'' అని తన బాధలన్నీ చెప్పుకుంటూ వచ్చాడు రాజారావు. చివరకు ''నాకు ఓ రెండు వేలు సాయం చెయ్యి. వచ్చేనెల్లో ఇచ్చేస్తా'' అన్నాడు.

మిత్రుడి బాధల పట్ల కళ్యాణ్‌కేమీ సానుభూతి కలగలేదు.

''నీకింతకు ముందే చెప్పాను. డబ్బిచ్చి స్నేహం పోగొట్టుకోవటం నాకిష్టం లేదని. అందువల్ల నన్ను డబ్బు అడక్కు. మరో సాయమేమయినా కావాలంటే అడుగు, చేస్తాను'' అన్నాడు కళ్యాణ్.


''మూసుకో, నోరు. నీ సాయమేం అవసరం లేదులే నాకు'' అన్నాడు రాజారావు కోపంగా.

''అంత కోపం పనికిరాదు. ఓ సలహా ఇస్తాను ఆ పనిచెయ్యి''

''ఏవిటది?''

''పాత సామెత. ఎక్కడ పోయిందో అక్కడే వెతుక్కోవాలన్నారు. ఆ పని చెయ్యి. బాగుపడిపోతావు.''

''ఏడ్చావులే.''



అయితే, ఆ తరువాత తీ మేదో గోచరించింది అతనికి. యాల్లో లంచాలు తీసుకోని ఆయనకూ భాగముంటుంది తీపరుడైన అధికారినని రు మార్చాడు ఆయన. తన నో అక్కడే వెతుక్కోవాలి.

ఆ ఆలోచన వచ్చాక ఇం సరుగారింటికి వెళ్ళాడు. ఆ అన్నాడని నాలుగు రాళ్ళు వ తీసేశారు. నాకో తల్లీ, పెళ్ళి

గ్గా ఆలోచించిన మీదట కళా ణ్ సలహాలో అంతరార్థ తనెక్కడ డబ్బు పారేసుకునా డు? ప్రభుత్వ కార్యాల వరు? ఆఫీసరుకూ తెలు విషయం. అందులో ఎవడో ఏదో కంప్లయింట్ చేశా ని, తను మహా నిజాయి వు చేసుకోటానికి పైసా రా డి లేని సీట్లోకి తన్ను ముందు కూడు పడగొట్టి వాడు ఆయనే. కనుక

ఊరుకోలేదు రాజారావు. మ న్నాడు సాయంత్రం ఆఫీ సనకు తన కష్టాలన్నీ చెప్పు న్నాడు. ''ఎవడో ఏదో సీట్లో నుండి నన్ను మీరు వల్సిన చెల్లెలూ, చదువు

కాకాని చక్రపాణి

కునే తమ్ముడూ వున్నారు. పెద్ద సంసారం. మా నాన్న సంపాదించి పెట్టిందేం లేదని మీకు తెల్సు. మీరు కనికరించకపోతే నేను భ్రష్టు పట్టిపోతాను'' అన్నాడు రాజారావు, ఆయన కాళ్ళు పట్టుకుంటూ.

''ఛ! ఛ! లే! లే! అదేం పని? నాకు తెలియక అడుగుతాను, అంత కష్టమేంటయ్యా నీకు. నీ పెళ్ళాం కూడా సంపాదిస్తోంది కదా?'' అనడిగాడు ఆఫీసరు.

''ఆవిడ నన్ను వదిలేసి వెళ్ళింది. మా అమ్మతో కలసి వుండటం ఆమెకిష్టం లేదు. ఇంట్లో తనయినా వుండాలి, లేదా వాళ్ళయినా వుండాలి అంది. వాళ్ళ నాయన కూడా కూతురి డబ్బు తినమరిగాడు. ఆమెను కాపురానికి పంపించడు. మా అమ్మ నన్ను నమ్ముకుని బతుకుతోంది. ఆమెని నట్టేట్లో ముంచలేను కదా!''

''అది నిజమే. పద, నేను వచ్చి నీ భార్యతోను, మామగారితోను మాట్లాడతాను.''

''వద్దు సార్. అది మొండి మొహ ుది. ఆ తంటాలేవో నేను పడ ానుగానీ, నన్ను కాస్తంత పైన కళ్ళుజూసే సీటుకి మార ్చండి. తమ రుణం వుంచుకో ను.''

''సర్లే. రేపుఫస్టుకు దుర్గయ్య రి రవుతారు. ఆ పోస్టులో నిన్ను వేస్తాను. వళ్ళు మరచి ప్రవర్తించకు. అతిగా తినెయ ్యలంటే కష్టం. తరువాత నేనూ ఏం చెయ్య లేను.''

''సరే సార్, మీ దయ'' అని వ ాడు అతను.

ఇంటికి వచ్చాక లెక్కలు వేసుకు ్నడు రాజారావు. రేఖ ఇచ్చే భరణం మూడు వేలు, ఆఫీసులో పై సంపాదన, ఆఫీ రు సగభాగం తీసేసినా, నా ుగు వేలయినా కనీసం వస్తుంది. ఇంక తన జీవితం ఫీగా ఎప్పటిలా గడిచిపోతుం ి.

ఆఫీసరుగారు మాట ఇచ్చినట్టే స్టు తారీక్కల్లా రాజారావును పదవీ విరమణ చేసిన దుర్గయ్య సీటులోకి మార్చారు. క్రితంలా తనిష్టమొచ్చినట్లు జనాన్ని పీడించి డబ్బు గుంజకుండా, ఈ పనికింత అ రేటు ఫిక్స్ చేశాడు. జనానికీ ేరం చేయాల్సిన ఇబ్బంది తప్పి సంతోషపడిపోయారు 'రాజారావు డబ్బు తీసుకు ేనేం? నిక్కచ్చి మనిషి. మాట తప్పడు. పని చేసిపెడ డు'' అని పేరు తెచ్చుకోసాగ ాడు.

అయితే, ఫస్టు తారీకు వచ్చింది ి రేఖ దగ్గర భరణం వసూలు చేయటమే కష్ట మైంది అతనికి. డబ్బు వచ్చేచోట ుసరిపాటు పనికిరాదని అత ప్పుడే నేర్చుకు న్నాడు. కనుకనే మొదటి తారీకునే అ ి రేఖ ఆఫీసుకు వెళ్ళాడు. లాంజ్‌లో కూర్చుని లోపలికి కబురుపెట్టాడు. రేఖ కొలీగ్ ంధ్య బయటకొచ్చి, ''బావున్నారా? రేఖ బాస్ ఛేంబర్‌లో వుంది లోపలికి కబురు పె ్టటం బాగుండదు. కాసేపు కూర్చుంటారా?'' అంది.

''ఎంతసేపు పడ్తుంది?'' అని డిగాడు రాజారావు చిటపటలాడుతూ. 'అది అక్కడ రంకుమొగుడితో కులుకుతూ వుంటే తనిక్కడ కూర్చోవాలి క బోలు' అనుకు న్నాడతను.

''మహా అయితే ఓ అరగంట''

''లేదు. టైం లేదు. మా ఆఫీసు ఓ అరగంట పర్మిషను తీసుకువచ్చాను. వెళ్ళి పోవాలి. సాయంత్రం వస్తానని చెప్ప ి'' అని లేచి వెళ్ళిపోయాడు. నిజానికి గవర్న మెంటు ఆఫీసులలో ఎవరు ఏ సమ యానికి వచ్చినా ప్రశ్నించే వాళ్ళుండరు. కానీ అందరికీ బేరసారాలుంటాయి కను అందరూ సమయానికే వస్తారు. ఆఫీసులో వుండకపోతే రాజారావూ నష్టపోతాడు.

అయితే, సాయంత్రం అతను రే ఆఫీసుకు వచ్చేసరికి ఓ అరగంట లేటయింది. ఓ జిడ్డు క్లయింటు తగిలాడు. ఫిక్స్ రేట్లు కూడా ఇవ్వనంటే పనెలా అవుతుంది. ఆమాత్రం జ్ఞానం కూడా లేని ఆ మని ిని వదిలించుకుని వచ్చేసరికి ఆలస్యమయిపో యింది రాజారావుకు. అప్పటికే రేఖ ఇంటికి వెళ్ళిపోయింది. మామ గారింటికి వెళ్ళి భరణం తెచ్చుకోవటం అతనికిష్టం లే ు. కనుక మర్నాడు రేఖ ఆఫీసుకు వెళ్ళాలని తీర్మానించుకుని వెళ్ళిపోయాడు తను.

మర్నాడు పొద్దున్నే పది గంటలక ి రేఖ ఆఫీసుకు వెళ్ళాడు రాజారావు. భార్యకు కబురు పెట్టాడు. ఆమె రాంగానే, ''నిన్న కూడా వచ్చాను నేను. నువ్వు మీ బాస్ నాకొడుకు ఛేంబర్లో సరసాలాడుతున్నా వట'' అన్నాడు.

''నేనేమేడుస్తానో నీకనవసరం. ఎందుకు కొచ్చావో చెప్పు'' అంది రేఖ.

''ఈ నెల ఇవ్వాల్సిన మూడు వేల కోసం వచ్చాను.''

''ఎందుకివ్వాలి''

''నన్ను వదలిపెట్టి వెళ్ళినందుకు. డబ్బివ్వటం ఇష్టంలేకపోతే వచ్చి కాపురం చెయ్యి..''

''నేను నీ ఇంటికి రాను.''

''సంతోషం. మా బామ్మతో చేసుకున్న ఒప్పందం ప్రకారం నా మూడు వేలూ నా మొహాన తగలెయ్యి. నేను వెళ్ళిపోతాను.''

''పెళ్ళాం దగ్గర భరణం పుచ్చుకోటానికి సిగ్గులేదూ!''

ఆమె వంక విచిత్రంగా చూశాడు రాజారావు. ''డబ్బు విషయంలో నాకు సిగ్గు ఎగ్గూలు లేవు.''

''నాకున్నాయి. పర్సనల్ వ్యవహారాలు నేను ఆఫీసులో మాట్లాడను. ఇంటికిరా. ఇస్తాను.''

''సరే'' అని రాజారావు లేచి వెళ్ళబోతూంటే అంది రేఖ. ''ఓ పదిరోజులు పోయాక రా. మా పెద్దక్కా, బావ చండీగఢ్ నుంచి వచ్చారు. వాళ్ళ ముందు నువ్వు దేభ్యం ముఖం వేసుకుని భరణం తీసుకోటానికి రావటం నాకు సిగ్గుగా వుంటుంది.''

''నేనన్ని రోజులు ఆగలేను. ఇవాళ సాయంత్రమే వస్తాను''

''ఛీ'' అని రేఖ ఆఫీసులోపలికి వెళ్ళిపోయింది.

రాజారావు చెప్పినట్టే సాయంత్రం ఏడు గంటలకల్లా మామగారింటికి వెళ్ళాడు. స్కూటర్ బయట పార్క్ చేసి, గేటు తెరుచుకుని లోపలకెళ్ళాడు. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ఇంట్లో ఎవరూ వున్నట్టు లేదు. బయట వరండాలో రామారావు ఏదో పుస్తకం చదువుతూ కూర్చున్నారు. అల్లుడు రావటం చూశారు కానీ ఆయన అతన్ని పలుకరించలేదు. రాజారావే వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు. ''రేఖ ఇంట్లో లేదా?'' అనడిగాడు ఆయన్ని.


ఆయన అందుకు బదులు పలకలేదు. ''జనం డబ్బు వెంపరలాటలో పడిపోతున్నారు. డబ్బుకు దాసోహం చేస్తున్నారు. అలా అని డబ్బు సంపాదించవద్దని చెప్పటం లేదు. ఉచ్చం, నీచం చూసుకోవాలి. డబ్బు మనకు యజమాని కారాదు. అది బానిసగా వున్నంత వరకే మనకు జీవన పరమార్థం లభిస్తుంది'' అన్నాడాయన చేతిలో పుస్తకం పక్కన పెడ్తూ.

''ఇంతకీ మీరనేదేమిటి?'' అనడిగాడు రాజారావు, విసుగ్గా.

ఆయన అతని మాటలు విననట్టే చెప్పుకుపోగాడు. ''నరశింహ శతకకారుడేం చెప్పాడో తెల్సా?

తల్లి గర్భము నుండి ధనము తే డెవ్వడు
వెళ్ళిపోయెడి వా డి వెంట రాదు;
లక్షాధికారైన లవణమన్నమెకాని,
మెఱుంగు బంగారంబు మ్రింగ బోడు
విత్తమార్జన జేసి విఱ్ఱవీగుటె కాని,
కూడ బెట్టిన సొమ్ము కుడువ బోడు;
పొందుగా మఱుగైన భూమిలోపల బెట్టి
దానధర్మము లేక దాచి దాచి
తుదకు దొంగల కిత్తురో దొరల కవునో?
తేనె జుంటీ గ లియ్యరో తెరువరులకు?'

అన్నాడు. ఇంత కష్టపడీ, అక్రమార్జన చేసి సంపాదించే డబ్బు వుంటుందా? అంతా మన భ్రమ. కనుక చెప్పొచ్చేదేమిటంటే..''




రాజారావుకు మామగారితో మాట్లాడటం ఎప్పుడూ విసుగే పుట్టిస్తుంది. అందుకే ఆయన మాట పూర్తి చెయ్యనివ్వకుండానే లేచాడు. ''రేఖ వాళ్ళు సినిమాకు వెళ్ళినట్టున్నారు. నేను మళ్ళీ వస్తాను'' అని వెళ్తూ.

''తొందరేం. రెండు మంచి మాటలు విని వెళ్లువుగాని''

''లేదులెండి. నాకు పని వుంది'' అని మరో మాటకు అవకాశమివ్వకుండా చరచరా నడుచుకుంటూ వెళ్ళి గేటు తీసి, వీధిలోకి చూశాడో లేదో, అవాక్కై నిలబడి

పోయాడు రాజారావు.

ఇంటి ముందు పార్క్ చే[సిన] తన స్కూటర్ లేదు. వీధిలో అటూ ఇటూ పరుగెత్తి చూశాడు. ఎక్కడా కన్పించలే[దు]. ఏం చేయాలో తోచలేదు రాజారావుకు. స్కూటరు పోవటం అశనిపాతమనిపించి[ంది] అతనికి. తనెంత కష్టపడి, డబ్బు దాచి స్కూటరు కొన్నాడు! పోలీసు కంప్లయింట్ ఇస్తే తన స్కూటరు తిరిగి వస్తుందా? నిరాశగా మామ గారింటికి తిరిగివచ్చి ఆయనకు చెప్పాడు. ''స్కూటరు ఎవరో కొట్టేశారు''.

''అయ్యో పాపం! ఎవరి [పని]నో అది. పద, పోలీసు కంప్లయింటు ఇద్దాం'' అన్నాడాయన లేస్తూ.

ఇద్దరూ వెళ్ళి పోలీసు స్టే[ష]నులో కంప్లయింటు చేశారు. [స]బిన్స్పెక్టరు అన్ని వివరాలూ రాసుకుని, మాములు [ధో]రణిలో ''మా ప్రయత్నం మేం చేస్తాం. మీ స్కూటరు మీకప్పగిస్తాం'' అని భరోసా [ఇ]చ్చాడు కానీ, ప్రభుత్వోద్యోగి అయిన రాజారావుకు నమ్మకం కలగలేదు. ప్రభుత్వ [వి]ధివిధానాలు ఎలా వుంటాయో అతనికి తెలుసు.

పోలీసు స్టేషను దాటి బ[య]టికి వచ్చాక అల్లుడికి స్వాంతన వచనాలు చెప్పాడు రామారావు.

''నువ్వు స్కూటరు పోయి[ం]దని మనసు పాడుచేసుకోకు. మన సొమ్మయితే తిరిగి వస్తుంది. ఈ ప్రపంచంలో ఎ[న్ని] దుఃఖాలు వున్నాయో! వేటికని దిగులు పడుతూ కూర్చుంటాం. వాటి ముంద[ు] స్కూటరు పోవటం అంత గొప్ప దుర్ఘటన కాదు. స్కూటరు మళ్ళీ కొనుక్కోవచ్చు. భర్తృహరి ఏం చెప్పాడంటే...''

''వద్దులేండి. నేనిప్పుడు [ఆ] మాటలు వినే స్థితిలో లేను'' అని గిరుక్కున వెనక్కి తిరిగి తల్లి ఇంటి వైపుగా నడి[చి] పోయాడు రాజారావు.

మనస్థిమితం తప్పిపోయి[న]ది అతనికి. ఏ పనీ చేయబుద్ధి పుట్టలేదు. ఎవరితో మాట్లాడాలన్నా చిరాకు అన్పి[ం]చింది అతనికి. ఆఫీసుకు కూడా వెళ్ళబుద్ధి కాలేదు. కానీ ఆఫీసుకు వెళ్ళక తప్పదు. [జీ]తెలుపు పెడ్తే వచ్చే పై సంపాదన పోతుంది. నాలుగైదు రోజుల దాకా అన్యమనస్కంగా[నే] గడిపాడు రాజారావు. తను అంత కష్టంలో వున్నా తనని ఆదుకోటానికి ఎవరూ [లే]లేదు. తల్లి ఇవ్వాల్సిన డబ్బివ్వలేదని పీడించసాగింది. ఆ కారణంగా ఓరోజు ఆమెతో పోట్లాట కూడా పెట్టుకున్నాడు అతను. ఇంత జరిగినా రేఖ వచ్చి, ''అయ్యో, స్కూట[రు] పోయిందటగా?'' అన్న సానుభూతి కూడా చూపించలేదు. అసలు తన స్కూటరు పోవటానికి కారణం ఆమే. భరణం కోసం మామగారింటికి వెళ్ళినప్పుడే అది పోయింది. తను ఆమె ఆఫీసుకు వెళ్ళినప్పుడు తనకివ్వాల్సిన డబ్బు ఇస్తే ఇంత ఘోరం జరి[గి] వుండేది కాదుగదా!

ఆ మొత్తం ఆమె దగ్గర నుండే వసూలు చెయ్యాలి. అలా నిశ్చయించుకున్న రాజారావు ఓరోజు మధ్యాహ్నం లంచ్‌టైంలో రేఖ ఆఫీసుకు వెళ్ళాడు. అతన్ని చూస్తూనే రేఖ లాంజ్‌లోకి వచ్చింది.

''పాపం, స్కూటరు పోయిందిటగా?'' అని అడిగింది, సానుభూతి ప్రకటిస్తూ.

''అవును. పోయింది. అం[దు]కు పెదవులు చప్పరించి సానుభూతి వ్యక్తం చేస్తే సరిపోతుందా ఏం?'' అన్నాడు రాజారావు.

''మరేం చేయాలట?''

''నువ్వివ్వాల్సిన మూడు వేలూ ఇమ్మని నీ ఆఫీసుకు వచ్చా[ను]. పర్సనల్ వ్యవహారాలు ఆఫీసులో మాట్లాడనని ఇంటికి రమ్మన్నావు. నీకోసమే మీ ఇంటికి వచ్చి స్కూటరు పోగొట్టుకున్నాను. దాని ఖరీదు నువ్వే ఇవ్వాలి.''

''అందుకు నాదా బాధ్యత? నేనివ్వను.''

''ఎందుకివ్వవు? చచ్చినట్టు ఇస్తావు. నేను ఇక్కడకు వచ్చినప్పుడే [నా] డబ్బు నా మొహాన పారేస్తే నా స్కూటరు పోయేది కాదు గదా!''

''అజాగ్రత్తగా వుంటే ఎక్కడైనా పోవచ్చు. మా ఆఫీసు దగ్గరయినా పోవచ్చు. మీ ఆఫీసు దగ్గరయినా పోవచ్చు.''

''మా ఆఫీసు దగ్గరపోతే నిన్నడిగేవాడిని కాదు. మీ ఇంటి దగ్గర పోయింది కాబట్టి నువ్వే దాని ఖరీదు ఇచ్చుకోవాలి.''

''నిన్ను స్కూటరు మీద ఎవరు రమ్మన్నారు? నడిచి రాలేకపోయావా?''

''మనవి కాకపోతే కాశీదాకా దేకమన్నారట. నా వల్లకాదు. ఇప్పుడు కొత్త స్కూటరు కొనాలంటే పాతికవేల పైనవుతుంది. అంత ఇవ్వమనటం లేదు. బండి సెకండ్ హాండుది కాబట్టి పది వేలివ్వు''

''నీ బండిపోతే నాకు శిక్షా? నేనివ్వను.''

''మొగుణ్ణి వదిలేసి లేచిపోయిందానికి ఎంత శిక్ష వేసినా పాపం లేదు. అది [సరే]. నువ్విచ్చాల్సిన మూడు. మొత్తం పదమూడు వేలివ్వు. నేను వెళ్ళిపోతాను.''

''అంత డబ్బు నా దగ్గర లేదు. ఉన్నా ఇవ్వను. రేపురా, భరణం మూడు వేలూ పట్టుకెళ్ళు'' అంది రేఖ లేస్తూ.

''కూర్చో'' అని ఆమె చెయ్యి పట్టి లాగాడు రాజారావు.

''ఏ విటది? వచ్చేపొయ్యే జనం. గోల చెయ్యకు'' అంది రేఖ విసుగ్గా.

''నువ్వు ఇవ్వాళ నాకివ్వాల్సిన పదమూడు వేలూ ఇవ్వకపోతే నేనిక్కడ నుండి కదలను. నీకు నా గురించి సరిగ్గా తెలీదు. అరుస్తాను. గోల చేస్తాను. ఏమయినా చేస్తాను. నీ పరువు తీస్తాను.''

''నువ్వేం చేసినా నా దగ్గర ప్రస్తుతం పదమూడు వేలు లేదు. కాబూలీవాలా [లా] తగలడ్డావు. ఏ జన్మలో చేసుకున్న పాపమో నీ రూపంలో వచ్చింది.''

''నువ్వేమనుకున్నా నాకభ్యంతరం లేదు. డబ్బు లేకపోతే నీ మెళ్ళో గొలుసు దిగా, అదివ్వు''

''ఇది మంగళసూత్రం. గొలుసుకాదు'' అంది రేఖ మెళ్ళో నానుతాడు [ప]ట్టు కుంటూ.

''ఏదయితేనేం? నేను కట్టిందేగా? అది నా ముఖాన పడెయ్యి. మొగుడితో కాపురం చెయ్యనిదానికి అది మాత్రం ఎందుకు మెళ్ళో''

అలా రాజారావు అనగానే ఆమెకు విపరీతమైన కోపం వచ్చింది. ఏడుపు[వ]చ్చింది.

''ఛీ... దుర్మార్గుడా, వెళ్ళు. నీ ముఖం నాకు చూపించకు'' అంది వెక్కుతూ.

''అదిచ్చెయ్యి వెళ్ళిపోతాను. మళ్ళీ ఈ నెలలో నీకు నా ముఖం చూపించను''

రేఖకు అసహ్యమేసింది. ప్రపంచంలోని దౌష్ట్యమంతా అతని రూపంలో అవతరించినట్లు అనిపించింది ఆమెకు. మరేం మాట్లాడకుండా తాళిబొట్టున్న నానుతాడు తీసిచ్చింది. అలా ఇస్తుంటే ఆమె కళ్ళంబట నీళ్ళు వచ్చాయి.

ఆమె మనస్సులోని వ్యధను ఏమాత్రం అర్థం చేసుకోని అతను, చేత్తో నానుతాడు బరువు అంచనా వేస్తూ, ''ఎన్ని తులాలు? పదివేలు వస్తుందనుకుంటాను'' అన్నాడు.

''ఏమో, నాకు తెలీదు'' అంది రేఖ, లేస్తూ.

''ఉండు. భరణం మూడు వేల కిందా ఆ చెవుల దిద్దులు ఇవ్వు''

''తీసుకుపో, దరిద్రుడా? పెళ్ళాన్ని ముండ మోయించిన ఘనత నీకే దక్కుతుంది'' అని చెవుల దిద్దులు తీసి అతని చేతిలో పెట్టి ఆమె కళ్ళు తుడుచుకుంటూ ఆఫీసులోకి వెళ్ళిపోయింది. అంత నిర్లజ్జను ఆమె భరించలేకపోయింది. ఏదిచ్చయినా అతన్ని వదిలించుకోవాలన్న మనస్థితిలో వుందామె.

రాజారావు గొలుసూ, దిద్దులూ తృప్తిగా జేబులో వేసుకుని, స్కూటరు దొరికిందేమో ఎంక్వయిరీ చెయ్యటానికి పోలీసు స్టేషను దిశగా సాగిపోయాడు.

●

